క్లుప్తంగా

తప్పిపోయిన పిల్లల అప్పగింత

మహబూబాబాద్ రూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలు ఎటుపోతున్నారనే విషయాన్ని గమనిస్తూ ఉండాలని టౌన్ ఎస్సై శివ అన్నారు. పట్టణంలోని ఎర్రబొడు కాలనీకి చెందిన ముగ్గురు పిల్లల పతంగుల ఆటలో పడి ఆదివారం తప్పిపోయారు. దీంతో వారి తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ముగ్గురు పిల్లల ఆచూకీ కనుగొని వారికి అప్పగించారు. తనిఖీల్లో బ్లూ కోల్ట్స్ పీసీలు దిడ్డి అనిల్, రుద్రయ్య, వీరన్న పాల్గొన్నారు.

అండగా ఉంటా..

పెద్దవంగర: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సుధీర్ కుమార్ తండ్రి బొచ్చుల చంద్రయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం దయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎన్ఆర్ఐ సునీల్ రెడ్డి, సోమారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ శోభ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ మాయం

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన స్పోర్ట్స్ కిట్‌ను తమకు అందించకుండా మాయం చేశారంటూ మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ గ్రామానికి చెందిన బానోత్ అనిల్, చందులాల్, సురేష్, రాజుతోపాటు పలువురు డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెంకు చెందిన జోగి చుక్కమ్మ(70) అనే వృద్ధురాలు గ్యాస్ సిలిండర్ పేలి గాయాలతో చికిత్స పొందుతూ ఆదివారం వరంగల్ ఆస్పత్రిలో మృతి చెందింది. ఎస్సై గండ్రాతి సతీష్ కథనం ప్రకారం .. జనవరి 11వ తేదీన ప్రమాదవశాత్తు ఇంట్లో గ్యాస్ లీకేజీతో మంటలతో శరీరానికి గాయాలు కావడంతో అమెను వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతు మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



గూడూరు: యువత ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎల్ఎస్ఆర్. కన్‌స్ట్రక్షన్స్ ఎండి లింగాల రాధా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మధనాపురంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సుధీర్ రెడ్డి తల్లిదండ్రులు లింగాల పద్మ వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు ఆదివారం ముగిశాయి అనంతరం బహుతులు అందజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆరోగ్యం, గ్రామపార్టీ అధ్యక్షుడు లింగాల యాదవరెడ్డి, బోడ వాల్య, మోహన్, మాలతి, బాలాజీ, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

డీఏలను విడుదల చేయాలి

మహబూబాబాద్ అర్బన్: సంక్రాంతి పండగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం భోగి సందర్భంగా సంఘం నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, వీరస్వామి, భద్రు నాయక్, నాగార్జున, లాల్ నాయక్, వెంకన్న, మహేందర్, బాలయ్య, యాకయ్య, దేవేందర్, శ్రీనివాస్, రమేష్, సారయ్య పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



దోర్నకల్: మండలంలోని తోడేళ్లగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కుంట కింగ్స్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎంపీటీసీ సభ్యురాలు ఎలమద్ది సత్యవతి ప్రారంభించారు. వార్డు సభ్యులు కృష్ణయ్య, రమ్యరాజు పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలంలోని చిన్న నాగారం గ్రామంలో అయోధ్య రాముడి అక్షింతలు ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు.
దంతాలపల్లి: మండలం లక్ష్మీపురం గ్రామంలో రాముడి అక్షింతల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల తరమ్మ, ఆంజనేయులు, యాకన్న, నరేష్ పాల్గొన్నారు.

భోగి వేడుకలు

మహబూబాబాద్ రూరల్: భోగి వేడుకల్లో పాల్గొన్న సెవెన్ హిల్స్ కాలనీ ప్రజలు



గూడూరులో భోగి వేడుకలు..



చిన్నగూడూరు: చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న మహిళలు



జిల్లా వ్యాప్తంగా ఆదివారం భోగి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గంగిరెద్దుల కోలాహలం కనిపించగా, ఆడపడుచులు ఇంటి ముందర వేసిన ముగ్గులతో కోలాహలం నెలకొంది. మహిళలు, చిన్నారులు పోటీపడి ముగ్గులు వేశారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. కుటుంబ సభ్యులు భోగి మంటలతో సందడి చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



గార్ల: ముగ్గులు వేస్తున్న మహిళలు



దోర్నకల్: బంకటసింగ్ తండాలో భోగి మంటల సందడి..



దోర్నకల్: ముగ్గులు వేస్తున్న మహిళలు



కేసముద్రం: శ్రీరాముడి ముగ్గు వేసిన మహిళ



కేసముద్రం: అయోధ్య రామమందిరం ముగ్గు..



నెహ్రూసెంటర్: ముగ్గు వేస్తున్న చిన్నారి



తొర్రూరు రూరల్: చింతలపల్లిలో గంగిరెద్దు విన్యాసం



చిన్నగూడూరు: బసవన్నతో భిక్షాటన..



నెల్లికుదురు: మేచరాజుపల్లిలో..



మహబూబాబాద్ అర్బన్: పతంగులతో చిన్నారులు..



దంతాలపల్లిలో..



మరిపెడ: ముగ్గులు వేస్తున్న మహిళలు

ముగ్గుల పోటీలు.. బహుమతుల ప్రదానం



మహబూబాబాద్ రూరల్: ముగ్గులు పరిశీలిస్తున్న వార్డు కౌన్సిలర్ బుజ్జివెంకన్న



గార్ల: బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్సై

మహబూబాబాద్ రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ వైస్ గవర్నర్ కిషోర్ కుమార్, ప్రెసిడెంట్ సోమ రజిని, కార్యదర్శి సోమ రాధాకృష్ణ, కోశాధికారి పుల్లకండం ప్రభాకర్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ వేమిశెట్టి స్రవంతి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నేత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాసవి క్లబ్ కపుల్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలే యోగేశ్వరరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

గార్ల: సీపీఐ ఆధ్వర్యంలో ఎల్లంకి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం మండలంలోని రాంపురంలో ముగ్గుల పోటీలు జిల్లా కార్యదర్శి విజయసారథి ప్రారంభించాడు. ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ తారాబాయి, ఉపసర్పంచ్ నవత, పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో క్రీడలు, రంగోలి పోటీలను లాయర్ జెట్టి చంద్రశేఖర్ ఆజాద్ ప్రారంభించాడు. కార్యక్రమంలో రజిత, పుష్పలత, అనిత, శ్రీలత, లింగాల సురేష్, శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

ఆదివాసీలకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్: ఆదివాసి అయిన తనకు ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం కల్పించాలని కోరుతూ విద్యుత్ శాఖ డీఈ ఎట్టి వెంకన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా ఎట్టి వెంకన్న మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ములుగు, భద్రాచలం, ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలలో మెజార్టీగా ఆదివాసి ఓట్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి అర్రం వీరస్వామి, రేగ వెంకటేశ్వర్లు, వాసం వీరస్వామి, తాటి సునీల్, సదయ్య పాల్గొన్నారు.



డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డిని సన్మానిస్తున్న వెంకన్న, తదితరులు

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



షీల్డ్ అందజేస్తున్న ఎస్సై దీపికరెడ్డి

మహబూబాబాద్ అర్బన్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి మానుకోట రూరల్ ఎస్సై దీపిక రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో ఆదివారం జేపీఎల్-4 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపునకు కార్యక్రమానికి ఎస్సై దీపిక రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో ముత్యాలమ్మ గూడెం విజయ్ లెవన్, జమాండ్లపల్లి యంగ్ స్టార్ నరేష్ టీంలు తలపడగా ప్రథమ స్థానం విజయ్ లెవన్ కైవసం చేసుకుంది. గెలిచిన జట్టుకు రూ.15,116 నగదు బహుమతిని, ద్వితీయ బహుమతిని రూ.8,016 అందజేశారు. కార్యక్రమంలో నామిరెడ్డి సీతారాంరెడ్డి, హమేంద్రాదేవి, బాబురావు, సాయి, యాకన్న పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: శ్రీగంగా యాదవ సంఘం యూత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు ఆదివారం ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో పోతురాజు రాజు, యూత్ అధ్యక్షుడు సంద మహేష్‌యాదవ్, సంఘం నాయకులు నేతుల రాకేష్, మహేష్, మధు, కుమార్, రేఖ నవీన్, శ్రీను, గోపి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: తెలంగాణ యాదవ మహాసభ క్యాలెండర్‌ను తెలంగాణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం యాదవ్ ఆదివారం ఆవిష్కరించాడు. కార్యక్రమంలో అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్, నరేష్ యాదవ్, వేణుయాదవ్, రవియాదవ్, ప్రవీణ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవుల క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



గార్ల: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



మహబూబాబాద్ రూరల్: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గోదాదేవి రంగనాథుల కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగానిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో..



దోర్నకల్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



నర్సింహులపేటలో..



కేసముద్రం: అమీనాపురం ఆలయంలో..



మరిపెడ రూరల్: ఎడ్జెర్లలో..

సంక్షిప్త సమాచారం

పీడీఎస్ బియ్యం స్వాధీనం

దోర్నకల్: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం డోర్నకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డోర్నకల్ ఎస్సై సంతోష్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. తోడేళ్లగూడెంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళగూడేనికి చెందిన సాధిని కృష్ణయ్య ఆటోలో నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపాడు.

విజయవంతం కావాలి

మహబూబాబాద్ రూరల్: ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కుమద్దతుగా తన వాహనానికి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం పోస్టరును అతికించారు. యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

రైతుకు సన్మానం

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సేంద్రియ పద్ధతిలో పంటలను సాగుచేస్తున్న గంట దామోదర్‌రెడ్డి అనే రైతును సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మార్తనేని పాపారావు, సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ధ్యేయం

మహబూబాబాద్ రూరల్: జాతీయ సమైక్యతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. భోగి, సంక్రాంతిని పురస్కరించుకుని భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా ఆదివారం జోడో యాత్ర పతంగులను ఎగురవేశారు. కార్యక్రమంలో ఫయాజ్, మహాలక్ష్మయ్య, లాలయ్య, రామరాజు, సురేష్, షఫీ, రోహిత్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

తొర్రూరు రూరల్: క్రీడాపోటీలతో మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యవంతంగా ఉంటామని సర్పంచ్ పోసాని పుష్పలీలాసంతోష్, ఉప సర్పంచ్ ధీకొండ యాకన్న అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పబ్బాల రాము, యూత్ నాయకులు పోసాని అనిల్, వీరమనేని రమేష్, కొమ్ము లక్ష్మణ్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.